

2లో

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మహిళా సంఘాల సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి

సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
ఆదివారం, 28 జూలై 2024 పేజీలు : 4



## ముఖ్యమంత్రి పర్యటన కల్లా

# కాలువ పనులు పూర్తి చేయాలి

### అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏన్కూరు మండలం హిమాంనగర్ వద్ద శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో ఎర్త్ వర్క్ పూర్తయినట్లు, స్ట్రక్చర్ ల పనులు తుది దశలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. సుమారు 70 కోట్ల ఖర్చుతో లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టని ఆయన తెలిపారు. పనులు ఆగకూడదని, లేబర్, మెషినరీ పెంచి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగించి, ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నాటికి పనులు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

• ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్)



## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- కూసుమంచిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో డ్రెయినేజీల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అనంతరం జుజ్జుల్ రావు పేటలో, తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా గ్రామాల వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

**కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ..**

మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారని తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగే సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మిగతా2 లో..



## మద్యం మత్తులో విద్యార్థులను చితకబాదిన అటెండర్‌పై కేసు నమోదు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల వద్ద గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులను అదే పాఠశాలలో అటెండర్ గా విధులు ని ర్వహించే భోజన విట్టల్ ఈనెల26వ తేది శుక్రవారం రోజున అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో తరగతుల మధ్య సమ యంలో విద్యార్థులు బయటకు రాగా వా రిని బూతులు తిడుతూ చేతులతో కర్రతో విద్యార్థులను గాయపరిచాడుఇట్టివిషయ మై విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యా యుడుకి తెలుపగా మిగతా2 లో..

## డయల్ 100,112 కాల్స్‌పై సత్వర చర్యలు తీసుకోవాలి

### పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్

**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోని డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందితో డయాల్ 100,112 కాల్స్ పై స్పందన వారి పనితీరు పై జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ... డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ మిగతా2 లో..



# డయల్ 100,112 కాల్స్‌పై సత్వర చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసేబుల్ పోలిసింగ్, ప్రోఆక్టివ్ పోలీసింగ్ ఉండాలి. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్ మరియు రద్దీ ప్రాంతాల్లో, విసబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ నిర్వహించాలి. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలేత్తే, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాలను ఎస్ హెచ్ ఓ లు సందర్శించాలి. శాంతి భద్రతల పరిరక్షణ మరియు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో డయాల్ 100, 112 టోల్ ఫ్రీ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు సిబ్బందిపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా సత్వర స్పందన, అత్యున్నత ప్రమాణాలను పాటించాలని సూచించారు. డయాల్ 100,112 హెల్ప్ లైన్ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది అని ఆపదలో ఉన్న బాధితులు పోలీసుల సహాయం కోసం డయల్ 100 కి ఫోన్ చేస్తారని ప్రతి పోలీసులు గుర్తించాలి. డయాల్ 100,112 వచ్చే ఫోన్ కాల్ విషయంలో ఎస్ఐ, సీఐ ఏసీపీ ల పర్యవేక్షించాలన్నారు .

డయల్ 100 కాల్స్ పై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని బాధితులకు అందించిన సహాయాలను సైతం రికార్డు చేయడం జరుగుతుం దన్నారు. సిబ్బందికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు ప్రధాన పాత్ర పోషిస్తూ ,సిబ్బందితో కలిసి పట్టణంలలో, గ్రామాలలో డయాల్ 100, 112లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డయాల్ 100 కి కాల్ చేస్తే తాము సురక్షితంగా ఉన్నట్లు అనే భావన ప్రజలలో మరింత పెంపొందించాలన్నారు. పోలీస్ శాఖ పై ప్రజలకున్న విశ్వాసాన్ని మరింత పెంచుతూ ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలన్నారు. డయాల్ 100 కాల్ వచ్చిన తర్వాత పోలీసులు బాధితులను చేరుకునే రెస్పాన్స్ సమయాన్ని తగ్గించాలని, తొందరగా సంఘటన స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుం టామన్నారు.జూ మీటింగ్ లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, కమీషనరేట్ పరిధిలోని ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది, ఇన్స్పెక్టర్ సిసి అర్బీ బుద్దె స్వామి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆర్ఐ లు దామోదర్, మధు లు, ఎస్ఐ లు, పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగ అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తాం..**
**- పి.డి.ఎస్.యు. యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వరరావు**



**ఖమ్మం/తల్లాడ జూలై 27 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో విద్య రంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా విద్యారంగా అభివృద్ధిని రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరిం చిందని, విద్య రంగాన్ని పరిరక్షించుకోవడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పి.డి.ఎస్.యు. యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వర్ రావు విద్యార్థి లోకానికి పిలుపుని చ్చారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆఫీసులోనీ రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ఎస్.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని గాడిలో పెట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అరకొరగా 7.3% నిధులు కేటాయించడం విద్యారంగాన్ని విస్మరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయలలో విద్యా ప్రమాణాలు దెబ్బతిని, విద్యారంగం పూర్తి సంక్షోభంలో కూరుకుపోయిందనీ అన్నారు. విద్యారంగానికి కేటాయించిన నిధులు విద్యాసంస్థల నిర్వహణకు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది జీతభత్యాలకు మాత్రమే సరిపోతాయి తప్ప విద్యారంగ నాణ్యత ప్రమాణాల అభివృద్ధికి, పరిశోధనల అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ ,మెస్, కాస్మోటిక్ చార్జీలను పూర్తిగా తక్షణమే విడుదల చేయాలని అన్నారు. స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ కు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రెసిడెన్షియల్స్ కు స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలకు నిలయాలుగా మారిన ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. ఆజాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావు, కాంపాటి పృధ్వి, సహాయ కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, సుమంత్ ,గణేష్, అనిల్, నరేందర్, సతీష్, తిరుపతి, రాకేష్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# కల కలం రేపుతున్న బాంబులు

**- భయందోళనలో కుటుంబికులు ?**



**మద్నూర్ /జులై 27 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని ఎంబల్వార్ లక్ష్మి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి ఆవరణలో జంతువులకు వేటాడే బాంబులు వేసి వెళ్లిపోవడం జరిగిందని ఇంటి యజమానురాలు లక్ష్మి తెలిపారు. గురువారం రోజున రాత్రి అందజా 12 గంటల సమయంలో ఇంటి ఆవరణలో పేలుడు శబ్దం వినబడటం తో కుటుంబికులు భయందోళన చెండటం జరిగిందని తెలిపారు. కిటికీ నుండి చూడగా ఇంటి ఆవరణ దట్ట మైన పొగమాంచు గా ఏర్పడటం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు తక్షణమే డైల్ 100 కు కాల్ చేసి పోలీసులకు విషయాన్నీ తెలుపడం జరిగింది. డైల్ సిబ్బంది తక్షణమే వారి ఇంటికి చేర్కొని పర్షిలించడం జరిగింది. కుటుంబ సభ్యులకు ధైర్యం అందించి కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జంతువులకు వేటాడే రెండు చిన్న బాంబులు ఇంటి ఆవరణలో ఒకటి పెలడం మరొకటి పెలకుండా ఉండ టం తో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంటి యజమానురాలు మాట్లాడుతూ కక్ష్య సాధింపు చర్య భాగంగా ఇంటి చుట్టూ సీసీ క్యామురాలు ఉండటం తో గుర్తు తెలియని వ్యక్తులు కరెంటు లేనప్పుడు రాత్రికి చిన్న బాంబులు విసిరేసి వెళ్లిపోవ డం జరిగిందని తెలిపారు. జంతులకు వేటాడే బాంబులపై మనుషుల యొక్క బరువు తాకితే ఆ బాంబులు పెలడం జరుగుతుందని కాలనీ వాసులు చర్చించుకుంటున్నారు . కక్ష్య సాధింపు చర్య భాగంగా కావాలచ్చి జంతువులకు వేటాడే బాంబులు వేసి భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో పోలీస్ సిబ్బంది నిఘా పర్యవేక్షణ లేక గ్రూపు తాగాదాలతో గ్రామాలలో శాంతి భద్రతలకు ఆటంకం కలుగుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మెనూర్ గ్రామంలోని ఓ ఇంట్లో జరిగిన సంఘటనను విచారణ చేపట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబికూరాలు కోరుకుం టుంది. ఇంచార్జ్ ఎస్సై సాయన్న పోలీస్ సిబ్బంది ఏ. ఎస్సై సుధాకర్, కానిస్టేబుల్ సాయిలు, హెూమ్ గార్డు యాసిన్ సంఘటన జరిగిన విషయాన్నీ పర్షిలించి ఉన్నత అధికారులకు తెలియజేసి కేసు పర్షిలించడం జరుగుతుందని తెలిపారు. మద్నూర్ పోలీస్ స్టేషన్లో ఎస్. ఐ. నియమించకుండా ఉమ్మడి మండలాల గ్రామాలలో పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ లేక శాంతి భద్రతలకు ఆటంకం కలుగుతుందని ఉమ్మడి మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర సరిహద్దుకు ఉన్నటువంటి ఉమ్మడి మండలాల పోలీస్ స్టేషన్ కు జిల్లా ఉన్నత అధికారులు తక్షణమే నూతన ఎస్సై నియమించి శాంతి భద్రతలు కాపాడాలని మండలాల వాసులు కోరుకుంటున్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ కు , ఎస్ ఆర్ కన్వెన్షన్ లో జరిగే శేషు కుమార్ సంవత్సరీకానికి మంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5:30 గంటలకు చింతకాని మండలం జగన్నాధపురంలో కోలేటి సూర్య ప్రకాష్ రావు కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు ఖమ్మంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద ఖలీల్ తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. మంత్రి పాల్గొనే ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## మద్యం మత్తులో విద్యార్థులను చితకబాదిన అటెండర్‌పై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రాజేశ్వరశర్మ పోలీసులకు ఫి ర్యాదు చేశారు ప్రధాన ఉపాధ్యాయుడి ఫి ర్యాదు మేరకు శనివారం అతనిపై కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లా రెడ్డి పట్టణ ఎస్ ఐ బొజ్జ మహేష్ ఒక ప్రక టనలోతెలిపారు

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**చొప్పదండి /కరీంనగర్,( అక్షరం న్యూస్ ):** శనివారం రోజున నవభారతి మండల సమాఖ్య ఐకెపి చొప్పదండి కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి హాజరు అయినారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాల్లో పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకం, ఎంటర్ప్రైజెస్ పుట్టగొడుగుల పెంపకం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, అదనపు అధికారి సునీత మండల ఎమ్మార్వో నరేందర్,ఎంపీడీవో జిల్లా స్థాయి డీపీయం, ఐకెపి ఎపిఎం నర్మద, మండల స్థాయి సిబ్బంది, గ్రామ సంఘం అధ్యక్షులు వివోఏలు హాజరు అయినారు.

## పలు రెస్టారెంట్లు, ఎస్టీ బాలుర హాస్టల్‌లో ఆహార తనిఖీలు చేపట్టిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్





**ఖమ్మం/ తల్లాడ జూలై 27 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి పట్టణంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ పలు రెస్టారెంట్లు, ఎస్టీ బాలుర హాస్టల్ లో శనివారం ఆహార తనిఖీలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన సత్తుపల్లి ఎస్టీ బాలుర హాస్టల్, శ్రీ మారుతి రెస్టారెంట్, బొమ్మరిల్లు రెస్టారెంట్, లఫ్లీ రెస్టారెంట్లలో తనిఖీ లు చేశారు. ప్రమాదకర కెమికల్స్ వాడరాదని, కిచెన్ లోపల, పరిసరాలు పరిశుభ్రతను పాటిం చాలని నిర్వహకులకు సూచించా రు. ఆహార పదార్థాలను పరిశీలించి, అనుమానిత ఆహార పదార్థాల నమూనాలు సేకరించి, ల్యాబ్ కు పంపుతున్నట్లు, ల్యాబరేటరీ పరీక్షల ఫలితాలను బట్టి తగుచర్యలు చేపట్టనున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు.

# సీపీఆర్‌తో గుండె జబ్బులు నయం

**- కార్డియోపల్మోనరి రిససిటేషన్, ఛాతిని నొక్కడం ద్వారా గుండె నుండి శరీర భాగాలకు రక్త ప్రసరణ అందించవచ్చు...**

**- డాక్టర్ కళావతి బాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి...**



**మహబూబాబాద్ /గార్ల //అక్షరం న్యూస్:** ప్రపంచ కార్డియోపల్మోనరీ రిససిటేషన్ దినోత్సవమును పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని నలంద డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అద్యక్షత వహించగా, హాజరైన జిల్లావైద్యమరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, సడెన్ కార్డియాక్ అరెస్ట్ (ఎస్ సి ఏ ) అనేది గుండె లయ అపక్రమంగా మారడం కారణంగా గుండె పనులు ఆకస్మికంగా కోల్పోవడం వల్ల శ్వాస ఆగిపోతుందని, అటువంటి వ్యక్తి స్పృహ కోల్పోతాడని, తక్షణ నిర్వహణ లేనట్లయితే ఆకస్మిక గుండె పోటు వ్యక్తి మరణానికి దారి తీస్తుందని పేర్కొన్నారు. ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ కోసం అత్యవసర నిర్వహణలో కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సిపిఆర్) మరియు ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డీఫిబ్రిలేటర్ ఏఈ డి ఉంటాయని తెలిపారు. వేగంగా సరైన వైద్య సంరక్షణ అందించడం వల్ల బ్రతికే అవకాశం సాధ్యమవుతుందని తెలుపుతూ, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ ఛాతీ దగ్గర నొక్కడం మరియు రెస్క్యూ శ్వాసలు ఒకదాని తరువాత ఒకటి ఇవ్వాలని, ఇవి అత్యవసర వైద్య సేవలు అందే వరకు శరీరమంతా ఆక్సిజన్ తో కూడిన రక్తాన్ని ప్రసరింపజేయడంలో సహాయపడుతుందని అన్నారు. కార్డియోపల్మోనరీ రిససిటేషన్ మరియు ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డీఫిబ్రిలేటర్ తక్షణమే నిర్వహించబడితే సడెన్ కార్డియాక్ అరెస్ట్ ఎస్ సిఏ నుండి బ్రతికే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని వాస్తవానికి, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సిపిఆర్) మరియు డిఫిబ్రిలేషన్ త్వరగా ప్రారంభించడం వల్ల 50% వరకు బ్రతికే అవకాశం రేటును మెరుగుపరుస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయని తెలిపారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ,కార్డియోపల్మోనరీ రిససిటేషన్ సి పి ఆర్ , ఛాతి ని నొక్కడం ద్వారా గుండె నుండి శరీర బాగాలకు రక్తప్రసరణ అందించడం మొదటిదశ అని, ఎయిర్వే,రెండవ దశ హెడ్-టిల్ట్-చిన్-లిఫ్ట్ నైపుణ్యం ద్వారా వాయుమార్గాన్ని తెరవడం అని తెలిపారు. శ్వాస అవసరమైతే కృత్రిమ శ్వాసలను ఇవ్వాలని ఏ విధంగా చేయాలో డెమో చేసి చూపించారు. ఈ సమావేశము లో నలంద కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్ చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపిహెచ్ఈఓ వొబిలిశెట్టి రామకృష్ణ, కళాశాల ఎన్ఎస్ఎస్ కొ ఆర్డినేటర్ ప్రసాద్, రవి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# మానవ సేవలలో అన్నదానం సేవ గొప్ప సేవ

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయకులకు నారాయణ సేవ హర్షనీయం.**

**- శ్రీ సత్య సాయి సేవా సంస్థ రాష్ట్ర మహిళా యూత్ కోఆర్డినేటర్ నాగజ్యోతి**



**నాగర్ కర్నూల్ జూలై 27(అక్షరం న్యూస్ ):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు సూచించిన మాటల్లోనే సాయి సంస్థ,సాయి సేవాదళ్,యువత సాయి భక్తులు సమాజంలో మార్పుకు ప్రత్యేక సాయి భక్తుడు దోహదపడాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర మహిళా యూత్ కోఆర్డినేటర్ నాగజ్యోతి అన్నారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సత్య సాయి శిరిడీ సాయి మందిరంలో స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేసి, తదుపరి జిల్లా జనరల్ ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ హాకిం విశ్వప్రసాద్ ఆమెకు సత్యసాయి సేవా సంస్థ ద్వారా 2006 నుండి అందుతున్న ప్రత్యేక శిక్షణాలను వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయకులకు అన్నప్రసాద వితరణ సేవలు ప్రత్యేకంగా బాబా వారి స్పూర్తితో నిర్వహిస్తున్నామని అన్నారు.నారాయణ సేవ ఏడు సంవత్సరాలు పూర్తయిందన్నారు. ప్రతిరోజు 120 నుండి200 మంది రోగుల సహాయకులకు మధ్యాహ్నం భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.సత్యసాయిసంస్థ ద్వారా ఆధ్యాత్మిక,సామాజిక,విజ్ఞాన,వైజ్ఞాన,ఉపాధి సేవలను ఇతోధికంగా నిర్వహించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు హకీం మురళి, సభ్యులు ఎలిమే ఈశ్వరయ్య,బాలకృష్ణ,సత్య సాయి మహిళా కన్వీనర్లు,ట్రస్ట్ సభ్యులు సత్యసాయి వివిధ సేవాదళ్ సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రీన్ డే సెలబ్రేషన్



**నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి /జులై 27(అక్షరం న్యూస్ ):** మండల కేంద్రంలోని ఎస్ఆర్ పాఠశాలలో శనివారం ఘనంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్ జరుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నిమ్మరాజు తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు సమావేశం లో మాట్లాడుతు ప్రతి ఒక్కరు తమ వంతుంగా ఒక్క మొక్క నాటాలని చెట్లను ఎక్కువ పెంచడం వల్ల మనకు కావల్సిన ఆక్సీజన్ అందుతుందని సకాలంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ కాలుష్య నివారణకు దోహద పడుతుందని ఆమెతెలిపారు అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అవగహన కల్పించారు. పాఠశాల యాజమాన్యం ఉపాద్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల పరామర్శ



**కోహెడ/సిద్దిపేట,జూలై 27 (అక్షరం న్యూస్):** కోహెడ మనల కేంద్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ఆకస్మికంగా రేవోజు సురేందర్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం సంవత్సరం లోపే ఒకే కుటుంబంలోని ఇద్దరు యువకులు అన్నతమ్ముల ఆకస్మిక మృతి వారి ఇద్దరికి చిన్న పిల్లలు ఉన్నారు ఇలాంటి కుటుంబాన్నీ వారి పిల్లల భవిష్యత్తుకోసం ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, బిజెపి నాయకుడు కొండబత్తిని సతీష్, బిజెవైఎం మండల ప్రధానకార్యదర్శి గోగికారి సతీష్, నాయకులు నేదునూరి లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ జన్మదిన వేడుకలు

**పేట,జులై 27 (అక్షరం న్యూస్):** ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ,పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కోహెడ సింగిల్ విండో చైర్మన్ పెర్యాల దేవేందర్ రావు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్,మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు,బిఆరెస్ మండల యువత అధ్యక్షులు జాలిగం శంకర్, తాజా మాజీ ఉప సర్పంచ్ యాద అశోక్, రాష్ట్ర యువ నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి,లోనే మల్లేశం, బైరినేని సుకుమార్ రావు మాజీ ఏఎంసి డైరెక్టర్ ముంజ సంపత్, భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బబ్బురు శ్రీనివాస్,పోలవేణి కుమారస్వామి, మంద సురేష్, గొట్టం తిరుపతిరెడ్డి, పెరుగు సురేందర్ రెడ్డి,గాలి పెల్లి బాబు, బసవరాజు రాకేష్,అరె జగదీష్, వేల్పుల జాన్,తలారి నర్సయ్య,బందెల రాజమౌళి,వేముల రమేష్, గట్టు నాగరాజు,గడ్డం మహేష్,బస్వరాజు రాజశేఖర్, పొన్నాల సురేష్, పోతు సుదర్శన్, ఎడ్ల యాదగిరి, ఎడ్ల కృష్ణస్వామి,గూళ్ల కనకయ్య, పొన్నాల అరుణ్ కుమార్, మంద అరవింద్ అవేజ్,అఖిల్, పొన్నాల రాజు, తిప్పారపు స్వామి ఎలిగేటి కనకయ్య, దానబోయిన రాజయ్య, గూళ్ళ కిష్టయ్య, జాలిగం కనకయ్య, ఉడిగే దశరథం,మరియు తదితరులు పాల్గొన్నారు.

